భద్రాద్రి రామయ్య ముత్యాల తలంబ్రాలు పంపిణీ

ముత్యాల తలంబ్రాలు అందజేస్తున్న డిపో మేనేజర్

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 10: సీతారాముల ముత్యాల తలంబ్రాలు కార్గో ద్వారా సత్తుపల్లి డిపోలో బుకింగ్ చేసుకున్న వారికి గురువారం సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి కార్యాలయంలో అందజేశారు. ఇటీవల కార్గో ద్వారా రూ.151చెల్లించిన వారికి ఇంటి వద్దకే సీతారాముల కల్యాణం ముత్యాలు, తలంబ్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ ఎస్‌కే.మునీర్‌పాషా, వీబీవో కిన్నెర ఆనందరావు, ఏడీసీలు, తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు మహ్మద్ రజబ్ అలీ: బాగం

నివాళి అలర్పిస్తున్న సీపీఐ నాయకులు

రఘునాథపాలెం, ఏప్రిల్ 10: సుదీర్ఘకాలంపాటు శాసన సభ్యుడిగా సేవలందించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మహ్మద్ రజబ్ అలీ, 30 ఏళ్లపాటు పాపటపల్లి మాజీ సర్పంచ్‌గా పనిచేసిన కూరాకుల నర్సయ్యలు చిరస్మరణీయులని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు పేర్కొన్నారు. పాపటపల్లిలో గురువారం నిర్వహించిన రజబ్ అలీ, నర్సయ్యల వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ముందుగా వారి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, శింగు నర్సింహారావు, ఎర్రా బాబు, గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, పోటు కళావతి, పగడాల మల్లేశ్, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్లలో ..

కొణిజర్ల, ఏప్రిల్ 10: రజబ్‌అలీ స్ఫూర్తితో సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు యర్రా బాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో రజబ్‌అలీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆయన స్ఫూర్తితో యువత, విద్యార్థులు ఉద్యమించాలన్నారు. తుండు సోమయ్య, కొమ్మినేని వెంకయ్య, చింతల ఆదిరెడ్డి, దొడ్డపనేని వెంకటేశ్వర్లు, కొల్లి లక్ష్మయ్య, షేక్ సైదులు, ఎండీ.షారా పాల్గొన్నారు.

'మిరప నర్సరీలు చట్ట ప్రకారమే నడుచుకోవాలి'

మాట్లాడుతున్న జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి మధుసూదన్

రఘునాథపాలెం, ఏప్రిల్ 10: నర్సరీల చట్టం ప్రకారమే మిరప నర్సరీల యయజమానులు నడుచుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి మధుసూదన్ సూచించారు. నాణ్యమైన మిరప నారును పెంచాలని ఆదేశించారు. మిరప నర్సరీల యజమానులతో కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తన కంపెనీల నుంచి నాణ్యమైన విత్తనాలు సేకరించాలని, కలెక్టర్ పర్యవేక్షణలో నారు పెంచి రైతులకు సరఫరా చేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఏడీఏ పావని, పట్టు పరిశ్రమ అధికారి ముత్యాలు, వ్యవసాయ, ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు.

'మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి'

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 10: మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడడమే జార్జిరెడ్డికి అర్పించే నివాళి అని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్ అన్నారు. జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో ఆ సంఘం నాయకులు గురువారం అతడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దుగ్గిరాల విజయ** W/o. శివకృష్ణ, **వయస్సు:** 30సం॥లు,**వృత్తి:** గృహిణి, నివాసం:ఇ.నెం.8-84, చౌడవరం గ్రామం, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :జిల్లా రిజిస్ట్రార్ మరియు జిల్లా పరిషత్, ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని చౌడవరం(కె డబ్లు) గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా చౌడవరం (కె.డబ్లు) గ్రామపంచాయితీలో గల స్థిరాస్తి నివేశన స్థలము 394 చ॥గ॥ల నివేశన స్థలము అందు ఇంటి నెంబరు : 9-63 గా గల 890 చ॥అ॥లు(25x35.6) ప్లింథ్ ఏరియా గల రేకులతో నిర్మించిన గృహము మరియు 48 చ॥అ॥ (6X8) ప్లింథ్ ఏరియా, **డాక్యుమెంట్ నెం: 718/2025**, గల రేకులతో నిర్మించిన టాయ్‌లెట్స్ గ్రామపంచాయితీ మంచినీటి పంపు, విద్యుత్ సర్వీస్ యుక్తముగా స్థిరాస్తినకు హద్దులు మరియు కొలతలు : **తూర్పు:** గ్జీ పరిచిన వారి స్వంత స్థలము, ఆస్తి కొలత 50 అ॥, **పడమర** :దుగ్గిరాల గోపాలస్వామి గారి గృహము, ఆస్తి కొలత 50అ॥, **ఉత్తరము:**గ్రామపంచాయితీ రోడ్డు, ఆస్తి కొలత 60 అడుగులు, **దక్షిణము:** కుక్క నరహరి గారి గృహము, ఆస్తి కొలత 60 అడుగులు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్:9849246278

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

పెనుబల్లి, ఏప్రిల్ 10: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పెనుబల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మండలానికి చెందిన 68 మంది లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజప్రభాకర్, వైస్‌చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు పసుమర్తి విశ్వనాథ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
PLOT FOR SALE
★**Jangaon DTCP Open Plots** Reasonable Price, Clear Title, Prime Location by: SSVPD'S. 7382126789.
NT-329249

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **లింగాల బాలరాజు** S/o. ముత్తయ్య, **వయస్సు:** 40సం॥లు, **వృత్తి:** డ్రైవర్, నివాసం: కొండవనమాల గ్రామం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, తిరుమలాయపాలెం రెవిన్యూ మండలము, పిండిప్రోలు గ్రామ పంచాయితీ పరిధిలోని, పిండిప్రోలు రెవిన్యూ గ్రామము నందు గల DEMOLISHED H.NO.11-129(Assessment No. 1278) తత్సంబంధిత భాళీ స్థల విస్తీర్ణము:150-00 చ॥గ॥-125-41 చ॥మీ॥ మరియు **డాక్యుమెంట్ నెం: 70/2025**,లందు గల సమస్త శానిటరీ, ఫిక్చర్స్ మరియు ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్‌తో సహా గలట్టి స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు:** గునగంటి సత్యం గారి భాళీ స్థలము, **పడమర** :గ్రామ పంచాయితీ రోడ్డు,**ఉత్తరము:** దనియాకుల లక్ష్మయ్య గారి వ్యవసాయ భూమి, **దక్షిణము:** గందసిరి రాంబాబు గారి భాళీ స్థలము.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్:9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఇందిరమ్మ రాజ్యంలోనే పేద వర్గాలకు భరోసా

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం..
అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఇళ్లు ఇవ్వండి సారూ అంటూ బతిమిలాడుతున్న మహిళలు, మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10: ఇందిరమ్మ రాజ్యంలోనే పేద వర్గాలకు అన్ని విధాలుగా భరోసా లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మండలంలోని ఇస్లాపత్‌తండా, మేడిదపల్లి, ఏలువారిగూడెం, తెట్టెలపాడులో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను, పిండిప్రోలులో పీఏసీఎస్ గోదాము, షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందని హామీయిచ్చారు. ఏడు ఎకరాల వరకు రైతులకు రైతు భరోసా నిధులు జమ చేశామని మరో మూడు రోజుల్లో అందరికి జమ చేస్తామని తెలిపారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులు, రాకాసితండా వాసులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, సొసైటీ చైర్మన్లు రామసహాయం నరేష్‌రెడ్డి, చావా వేణు, డీసీవో గంగాధర్, ఆర్డీవో నర్సింహారావు, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, తహసీల్దార్ సుధీర్, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, మాజీ జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సారూ.. ఇళ్లివ్వరూ..

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10: 'ఒక్కసారి వచ్చి మా ఇళ్లు చూడండి.. పేదోళ్లకు ఇళ్లు మంజూరు చేయండి..' సారూ అంటూ రాముల ఆధ్వర్యంలో మహిళలు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతులు పట్టుకొని బతిమిలాడారు. దీనికి స్పందించిన మంత్రి.. దశలవారీగా అందరికి ఇళ్లు ఇస్తాం. మీ ఇంట్లో భోజనం కూడా చేస్తాం.. అంటూ మహిళలను మంత్రి బుజ్జగించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి గురువారం సాయంత్రం భారీ పోలీసు బందోబస్తు మధ్య పర్యటించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, పథకాల అమలు తీరుపై ప్రజలు ప్రశ్నించకుండా ఎక్కడికక్కడ పోలీసులు తగిన జాగ్రత్తలు చేపట్టారు. సమస్యలపై ప్రశ్నించేందుకు యత్నించిన వారిని అడ్డుకున్నారు. మేడిదపల్లి గ్రామంలో రావుల జగన్నాథరెడ్డి, మరికొందరు రైతులు రైతు రుణమాఫీ, రైతు భరోసాపై మంత్రిని నిలదీసేందుకు యత్నించగా.. వెంటనే వారిని పోలీసులు అదుపు చేశారు. తిరుమలాయపాలెంలో తురక స్వామి అనే యువకుడు సమస్యలపై ప్రశ్నించే ప్రయత్నం చేయగా.. అతడిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మంత్రి పర్యటనలో ఎక్కడ చూసినా పోలీసుల హంగామా స్పష్టంగా కనిపించింది.

జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 10: జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం చేస్తూ ముందుకు సాగుతుందని ఆ సంఘం రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్ బట్టి పాటి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్ అన్నారు. గురువారం సత్తుపల్లిలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో టీడబ్ల్యూజేఎఫ్ వైస్‌ప్రెసిడెంట్ చీనేని బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే టీడబ్ల్యూజేఎఫ్ పని చేస్తోందనడానికి ఇటీవల సంఘ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలే నిదర్శనమన్నారు. జిల్లా, మండలాల జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సాధన కోసం మంత్రులు, అధికారులను కలిసామన్నారు. సమావేశంలో నాయకులు బాలకృష్ణ, రవికిరణ్, మాధవరావు, సంజీవరావు, అయ్యప్ప, జానీ, మూర్తి, వేంసూరు, పెనుబల్లి, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

పోషణ పక్షంపై అవగాహన

వైరాటౌన్, ఏప్రిల్ 10: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమంపై గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ షేక్ బీజాన్‌బి మాట్లాడుతూ.. పోషణ పక్షంలో ఏప్రిల్ 22 వరకు భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా గురువారం అంగన్‌వాడీ టీచర్ చావా సునీత ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి: ట్రాఫిక్ ఏసీపీ

మామిళ్లగూడెం, ఏప్రిల్ 10: మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు వేసవి సెలవుల దృష్ట్యా సీపీ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ప్రతి రోజూ వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య ఇటీవల గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసు విభాగం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించినట్లు పేర్కొన్నారు. తమ తనిఖీల్లో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ, బైకులు, కార్లు నడుపుతూ మైనర్లు పట్టుబడుతున్నారని అన్నారు. గతంలో డ్రైవింగ్ చేస్తూ మైనర్ పట్టుబడితే జరిమానాలు విధించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించే వాళ్లమని గుర్తుచేశారు. ఇక నుంచి డ్రైవింగ్ చేస్తూ మైనర్లు పట్టుబడితే ఆ వాహనాలు సీజ్ చేస్తామని, వారితోపాటు వారి తల్లిదండ్రులను కూడా న్యాయస్థానంలో హాజరు పరుస్తామని హెచ్చరించారు. న్యాయస్థానం.. వారికి శిక్షలు, జరిమానాలు విధించే అవకాశం ఉంటుందని అన్నారు. అందుకని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. అలాగే, అధిక శబ్దం వచ్చే సైలైన్సర్లను బిగించుకొని తోటి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్న యువకులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాహనాలకు బీమా, నంబర్ ప్లేట్ సహా అన్ని సరైన పత్రాలు ఉండాలని, నడిపే వారికి లైసెన్స్ ఉండాలని సూచించారు. లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని, పట్టబడిన వాహనాలపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

'సాయిస్ఫూర్తి'లో జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్టివల్

విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందజేస్తున్న కళాశాల అధ్యాపకులు

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 10: ప్రపంచీకరణ నేపథ్యంలో ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్టివల్‌లు నిర్వహించాలని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ ఇంజినీరింగ్ మేధోస్ఫూర్తి -2కే 25 కన్వీనర్, కళాశాల పరీక్షల ఇన్‌ఛార్జి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ పాముల శేఖర్‌బాబు అన్నారు. గురువారం కళాశాలలో నిర్వహించిన టెక్నికల్ ఫెస్టివల్‌లో మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంజినీరింగ్ కళాశాల నుంచి విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్టివల్‌లో టెక్నికల్ ఈవెంట్స్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్, వైర్‌లెస్ కమ్యునికేషన్, సిగ్నల్ అండ్ ఇమేజ్ ప్రాసెసింగ్, ఎంబెడెడ్ సిస్టం అప్లికేషన్స్ తదితర సాంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పూటుకూరి శేషారత్నకుమారి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, విసాసన ఎడ్యుకేషనల ట్రస్టీ బండి అన్విద, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి, వైస్‌ప్రిన్సిపాల్ షేక్ యాకుబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న లింగాల, కొండబాల

బోనకల్లు, ఏప్రిల్ 10: బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్కిలో జరిగే పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రావినూతల గ్రామంలో జరిగిన ముఖ్యనాయకుల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. హస్తం పాలనలో చితికిపోతున్న తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకం, మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీ, కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, నాయకులు బంధం శ్రీనివాసరావు, బానోత్ కొండ, వేమూరి ప్రసాద్, ఇటికాల శ్రీనివాసరావు, కొనకంచి నాగరాజు, ముత్తారం వెంకటి, బెజవాడ మల్లికార్జునరావు, జెర్రిపోతుల రవీందర్, కంచర్ల బాబు, మాజీసర్పంచ్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల్లో ఫొటోగ్రాఫర్స్‌కు అవకాశం కల్పించాలి

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

బోనకల్లు, ఏప్రిల్ 10: ప్రభుత్వ పథకాల్లో ఫొటోగ్రాఫర్స్‌కు అవకాశం కల్పించాలని జిల్లా ఫొటోగ్రఫీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నాగరాజు కోరారు. గురువారం బోనకల్లులో జరిగిన కార్యక్రమంలో ఫొటోఅండ్ వీడియోగ్రాఫర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిట్టోజు శ్రీనివాస్, కార్యదర్శిగా సారిక చైతన్య, కోశాధికారిగా కొంగర తిరుపతిరావు, మండల గౌరవ అధ్యక్షుడిగా మోదుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి రాజేష్, సంయుక్త కార్యదర్శిగా షేక్ మదార్‌సాహేబ్, తోటపల్లి తిరుపతిరావు, కార్యవర్గసభ్యులుగా గంగుల గోపయ్యను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎస్సై కే.మధుబాబు, ఎస్సై దేవరాజు నాగరాజు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పిన్నం కనకారావు, రఘు తదితరులు పాల్గొన్నారు.

నేడు జ్యోతీరావు పూలే జయంతి: కలెక్టర్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 10: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహాత్మా జ్యోతీరావు పూలే 199వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఉదయం 9 గంటలకు ఖమ్మంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. శ్రీశ్రీ సర్కిల్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహానికి, కలెక్టరేట్‌లో పూలే చిత్రపటానికి పూలమాలల అలంకరణ చేస్తామని వివరించారు. బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజలు, సామాజిక సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముగిసిన ట్యాలీ శిక్షణ

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 10: ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో బీకాం విద్యార్థులకు టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో నిర్వహించిన టాస్క్ ట్రాలీ ట్రైనింగ్ గురువారంతో ముగిసినట్లు ప్రిన్సిపాల్ జాకీరుల్లా తెలిపారు. ఈ శిక్షణలో మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 10:ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో పని చేస్తున్న అభ్యర్థులు తమ ఐటీఐలో అడ్మిషన్ పొంది పరీక్ష రాసుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించినట్లు ఖమ్మం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత ట్రేడ్‌లలో మూడేళ్ల అనుభవం, ఈఎస్ఐ, పీఎఫ్ ఉన్నవారు అర్హులని అన్నారు. ఈ నెల 17లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రేపు బీఆర్ఎస్ సమావేశం

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్10: బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో శనివారం ఉదయం 9: 00 గంటలకు సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరవుతారని, మండల, గ్రామ శాఖల అధ్యక్షులు, మాజీప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు వేంసూరులో..

వేంసూరు, ఏప్రిల్ 10: బీఆర్ఎస్ వేంసూరు మండల జనరల్ బాడీ సమావేశం మండలంలోని మర్లపాడులోగల గొర్ల రాంమోహన్‌రెడ్డి ఇంటి వద్ద శనివారం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యోగ నియామకాలకు ప్రియదర్శిని విద్యార్థులు ఎంపిక

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 10: మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన బహుళజాతి కంపెనీల ఎంపికలో తమ కళాశాలకు చెందిన 31మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ కాటెపల్లి నవీన్‌బాబు తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడారు. సావి నెట్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ నిర్వహించిన ఎంపికలో మొత్తం 180మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, మొదటి రౌండ్ రాతపరీక్షలో 145మంది, రెండవ రౌండ్ టెక్నికల్ ఇంటర